# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 286 | వరంగల్ | బుధవారం, 19 ఆగస్టు 2026 | పేజీలు : 02



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




## ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు

# ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు

పాలకుర్తి వాణి, కొడకండ్ల : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఝాన్సీ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కొడకండ్ల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో వారి పేరు మీద ప్రత్యేక అర్చన,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, యువజన నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఏఎంసీ మరియు సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, ఆత్మ డైరెక్టర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.





## పాలకుర్తి మండలంలో...

పాలకుర్తి వాణి, పాలకుర్తి : టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగాం జిల్లా పాలకుర్తి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావణ్య మంజుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

పాలకుర్తి వాణి, పాలకుర్తి : అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో పాఠశాలలో మొక్కలు నాటారు. గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మాచర్ల స్వరూప సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ గురుకుల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు మొక్కలను సంరక్షిస్తూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గురుకుల సిబ్బంది లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానికులు కార్యక్రమంలో కార్యదర్శి ఎల్ ఎన్ కృపాకర్, మాచర్ల పుల్లయ్య, ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ బుచ్చిరెడ్డి, జోనల్ చైర్మన్ సారంగపాణి పాల్గొన్నారు.



## సోమేశ్వర ఆలయంలో పూజలు..

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** టిపిసిసి ఉప అధ్యక్షురాలు, ఝాన్సీ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాన్ని పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, పెద్ద తండ కె సర్పంచ్ బాలోజీ, ఉప సర్పంచ్ బానోతు రవీందర్, డైరెక్టర్ బానోతు రమేష్ నంగునూరు సోమేశ్వర్, మెతుకు రాజు, గంగాపురం స్వామి, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నారగాని ఎల్లయ్య,కునూరు కృష్ణమూర్తి, కొడకండ్ల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ ,పెద్ద తండ కె గ్రామ అధ్యక్షులు గుగులోతు లచ్చిరాం, వార్డ్ మెంబర్ దస్రు శ్రీను,సీనియర్ నాయకులు బానోత్ బాలు, లావుడియా రాందాన్, నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేదల కు దుస్తుల పంపిణీ

పాలకుర్తి వాణి, పాలకుర్తి : టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. మదార్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. అబ్బా అలి తో కలిసి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిరుపేదలకు దుస్తులు అందజేశారు. ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** రానున్న రోజులలో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రెతు వేదికలో స్టేషన్ ఘనపూర్ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి లాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దేశ ప్రజలకు ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా రేషన్ షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణి చేసేదని కానీ ఆ దొడ్డు బియ్యం పురుగులు, నూకలు, ముక్క వాసనతో తినడానికి అనువుగా ఉండేవి



కావని తెలిపారు. దింతో 90శాతం ప్రజలు దొడ్డు బియ్యం తినడానికి ఇష్టపడేవాళ్ళు కాదని దీనిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. ఒక్కరికీ నెలకు 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని చూసి అనేక రాష్ట ప్రభత్వాలు కూడా సన్న బియ్యం పంపిణి చేయాలని ఆలోచిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో కిరణ్ ప్రకాష్, తహసీల్దార్, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజాబాట

**శాతాపూర్ , పాలకుర్తి వాణి :** విద్యుత్ ప్రమాదాల నివారణ, ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో శాతపూర్ లో మంగళవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల అనిత ఇనుప తీగకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషాద ఘటన నేపథ్యంలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వినియోగదారులకు విద్యుత్ తీగలు, సర్వీస్ వైర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణ, అనధికారిక విద్యుత్ కనెక్షన్ల వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా విద్యుత్ శాఖ నోడల్ అధికారి పి. శ్రీకాంత్, జిల్లా విద్యుత్ శాఖ నోడల్ అధికారి/SE, పి. సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# పెద్దవంగరలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణంలో ప్రగతి సేవా సమితి మరియు శంకర కంటి ఆస్పత్రి సంయుక్తంగా మరియు గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్ ప్రోత్సాహంతో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కంటి వైద్యం అవసరమైన వారికి బిపి షుగర్ మరియు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి శంకరా కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ చేయించనున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్ మాట్లాడుతూ గ్రామంలో మసక బారిన వృద్ధుల కళ్ళలో వెలుగులు నింపుకోవాలని ప్రగతి సేవా సమితి ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలకు, వృద్ధులకు మునుముందు డాక్టర్లను గ్రామానికి పిలిపించి జనరల్ బాడీ చకప్ చేపిస్తామని సర్పంచ్ తెలియజేశారు. ప్రగతి సేవా సమితి ఏ కార్యక్రమాన్ని తీసుకన్నా మును ముందు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను, పంచాయతీ సెక్రెటర్ ఎ. వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ పసునూరి యాకయ్య, పెద్దవంగర మండల కో ఆర్డినేటర్ జలగం రామ్మూర్తి, పెద్దముప్పారం గ్రామ కో ఆర్డినేటర్ గొడిశాల వెంకన్న వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు మరియు వృద్ధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి ఆదర్శం

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రతి ఒక్కరూ పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహించారు. సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.



# అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం

- **శిశు మహిళా సమృద్ధి యాప్**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**పాలకుర్తి వాణి, జనగామ :** మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అంగన్‌వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి జనగామ జిల్లాలోనే మొదటిసారిగా వినూత్న ఆలోచనకు కార్యరూపంగా 'శిశు మహిళా సమృద్ధి' మొబైల్ యాప్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తానే స్వయంగా రూపొందించి, ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ నిర్వహించే కార్యకలాపాలను ఒకే సరళమైన వేదికపైకి తీసుకురావడం ఈ యాప్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల ప్రాథమిక పాఠశాల పాలకుర్తి ఉపాధ్యాయులు పచిక విజయ్ కుమార్ పచిక నీలిమ పుట్టినరోజు సందర్భంగా రూ.15,000 విలువ గల కలర్ ప్రింటర్ ను మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి , AAPC చైర్ పర్సన్ శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ సమక్షంలో అందజేశారు . కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎన్. శ్రీనివాస్, ఎస్. విజేందర్ ,బి.మంజుల, సిఆర్పి కిషన్, ఎమ్మార్సీ సిబ్బంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులందరికీ అరటి పళ్ళు అందజేశారు. విజయ్ కుమార్ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341